మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 29: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది పది మందికి ఉపాధికల్పించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఎస్సీ కార్పొరేషన్, ప్రోఫ్యాషన్ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు కుట్టు శిక్షణ పొందిన 70 మంది మహిళలకు శనివారం ఉచితంగా కుట్టుమిషన్లను మల్లారెడ్డి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారని అన్నారు. కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలు 10 మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు వ్యాపార రంగాల్లో రాణించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిగౌడ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జా నుంచి కమ్యూనిటీహాల్‌ను కాపాడండి

జవహర్‌నగర్, జూన్ 29: కబ్జా నుంచి కమ్యూనిటీహాల్‌ను కాపాడి స్థానికులకు అసరమయ్యేలా చూడాలని రాజీవ్‌గాంధీనగర్‌కాలనీవాసులు మున్సిపల్ ఆర్‌వో ప్రభాకర్‌యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. శనివారం జవహర్‌నగర్ కార్పొరేషన్ రాజీవ్‌గాంధీనగర్‌కాలనీవాసులు ఆధ్వర్యంలో కార్పొరేటర్ మేక లలితాయాదవ్ సమక్షంలో కమ్యూనిటీహాల్‌ను కాపాడి ప్రజావసరాలకు వినియోగమయ్యేలా చూడాలని కోరుతూ ఆర్‌వో ప్రభాకర్‌యాదవ్‌కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేక లలితాయాదవ్ మాట్లాడుతూ కమ్యూనిటీహాల్‌కు అక్రమంగా ట్యాక్స్ కట్టి కబ్జా చేద్దామని ప్రయత్నిస్తున్నవారిని నమ్మవద్దని, 2015లో కమ్యూనిటీహాల్‌ను ప్రభుత్వమే సీజ్ చేసిందని అన్నారు. పేద ప్రజలు చందాలు వేసుకుని కాలనీకోసం కమ్యూనిటీహాల్ నిర్మించుకుంటే కొందరు అక్రమార్కులు అడ్డదారిలో పన్ను కట్టి సొంతం చేసుకోవాలని చూస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీనగర్‌కాలనీవాసులుపాల్గొన్నారు.

ఆర్‌వో ప్రభాకర్‌యాదవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న రాజీవ్‌గాంధీనగర్‌కాలనీవాసులు

కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి



ఉప్పల్ నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

రామంతాపూర్,జూన్ : ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని,అన్ని పాఠశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ గౌతంను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,కాసం మహిపాల్‌రెడ్డి,ఫైళ్ల ప్రవీణ్,నేమూరి మహేశ్‌గౌడ్,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నంజనేయస్వామి ఆలయంలో పూజలు

కీసర: కీసరలోని ప్రసన్నంజనేయస్వామికి భక్తులు శనివారం ప్రత్యేక ప్రత్యేక పూజలు చేశారు.ఆలయంలోని గణపతి, శ్రీ రామలింగేశ్వ స్వామికి పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 50 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Mahabubnagar2 Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. ... DISPUTANT
AND
Katamoni Venkataiah Goud & Others
... OPPONENTS No: 1 to 5
NOTICE
1. K.Venkataiah Goud, S/o: K.Ramchandraiah, Age: 54 Years, Occ: Telugu Pundit UPS Shaikpally, GHM ZPHS Maddur, R/o: H.No: 8-1-78/F, Jagadamba Colony, Mahabubnagar Dist. Ph: 9177060638.
2. V.Vanaja, W/o: K.Venkataiah Goud, Age: 51 Years, Occ: Telugu Pundit ZPHS Maddur, R/o: H.No: 8-1-78/F, Jagadamba Colony, Mahabubnagar Dist. Ph: 9989629014.
3. V.Shailaja, D/o: Eshwarananda Goud, Age: 50 Years, Occ: Junior Telugu Pundit at ZPHS Koilkonda, R/o: H.No: 4-100/19/A/2, Santhosh Nagar Colony, Near Universal School, Yenugonda, Mahabubnagar Dist. Ph: 9550414765.
4. Brahmaiah, S/o: K.Mogulappa, Age: 44Years, Occ: SGT UPS Shaikpally, GHM ZPHS Maddur, R/o: H.No: 2-54, Chennaram, Kosgi, Narayanpet Dist. PH: 9491489375.
5. K.Mohan Goud, S/o: K.Ramchandraiah Goud, Age: 51 Years, Occ: SGT PS Karanamkunta Thanda, R/o: H.No: 4-129/4/B, Vijayapuri Colony, Uppal, Hyderabad. Ph: 8919965043.
.... OPPONENTS No: 1 to 5
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 20-07-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 25-06-2024
Counsel for Disputant
Sd/- **MOHAMMED.AVEZ**
Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta,
MAHABUBNAGAR **(Cell: 9848234978)**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 29: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంసీఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ (కొండాపూర్) మేనేజింగ్ డైరెక్టర్ నండూరి అన్నారు. శనివారం దమ్మాయిగూడ పరిధి బండ్లగూడ 5వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో కౌన్సిలర్ సురేఖభాస్కర్‌గౌడ్‌లో కలిసి వారు మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, ప్లేట్స్, గ్లాస్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు భాస్కర్ గౌడ్, రాజుముదిరాజు, పాండుగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకాలు, యూనిఫాంలు అమ్ముతున్న

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

మేడ్చల్, జూన్ 29: పుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్న పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్ రాథోడ్, సంతోష్ డిమాండ్ చేశారు. మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లో ఉన్న సీఎంఆర్ పాఠశాలలో యూనిఫాంలు, టైలు, బెల్ట్‌లు, పుస్తకాలు విక్రయిస్తున్నారని శనివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం వల్లే విద్యా సంస్థలు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్, నాయకులు అరుణ్, బాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- రైతు భరోసా కోసం అన్నదాతల సూచనలు,సలహాలు స్వీకరణ
- హాజరైన రైతులు

శామీర్‌పేటలో జరిగిన సమావేశంలో రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరిస్తున్న చైర్మన్ మధుకర్‌రెడ్డి

శామీర్‌పేట, జూన్ 29 : రైతు సంక్షేమానికి సొసైటీ, ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నాయని శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘం చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేటలోని సొసైటీ కార్యాలయంలో రైతుబంధు పథకంపై రైతులతో సలహాలు, సూచనలు సేకరించేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారంతో పాటు రైతు సంక్షేమానికి సొసైటీ ముందుండి పని చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించనున్న సంక్షేమాలు, అభివృద్ధి కార్యక్రమాలను రైతులకు ఎప్పటికప్పుడు అందజేస్తామన్నారు. ఈ రోజులు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే రైతు బంధుపై రైతులకు సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో నర్సింలు, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

కీసర: రైతు భరోసా పథకం అమలు కోసం రైతుల నుంచి పలు సూచనలు స్వీకరిస్తున్నామని డీసీఓ రాజేందర్‌రెడ్డి తెలిపారు. మండల సహకార సంఘం కార్యాలయంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం రైతు మహాజనసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రైతుల జాబితాను తీసుకొని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. అర్హులైన రైతులను ప్రభుత్వం ఎంపిక చేస్తుందన్నారు. రైతులందరు మండల వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, డైరెక్టర్‌లు ధర్మా, మల్లేశ్, బిట్ల అమారావతి, పోచిరెడ్డి, అంజిరెడ్డి, మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, సీఈఓ కృష్ణారెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

బోనాలను ఘనంగా నిర్వహిస్తాం..

మల్కాజిగిరి మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద బోనాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, జూన్ 29: బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శనివారం అమ్మవారి ఆలయం వద్ద బోనాల ఉత్సవాల ఏర్పాట్లను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైమాస్ట్ లైట్లు, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్నామని అన్నారు. విద్యుత్ శాఖ, వాటర్ వర్క్స్, మున్సిపల్ సిబ్బంది పనులను పరిశీస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేష్, వాటర్ వర్క్స్ అధికారి అజయ్, రాము, నాయకులు సునీల్, సంతోష్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT JANGAON
I.A. No. 582 of 2023
IN
O.S. No. 42 of 2022 (NEW)
O.S. No. 123 of 2010(OLD)
Between:
Kalkonda Narsimha Chary and another. ...Petitioners/Plaintiffs
AND
Kalakota Srinivasachary (Died) and others ...Respondents/Defendants
To,
R8. Kalakota Vakula Devi, W/o.Srinivasacharyulu, age: 62 years, Occu: House wife, R/o. Wardhanna pet (V&M), Warangal district.
R10. Kalakota Sheshu, S/o.Srinivas, age: 37 years. H.No.160/B,Sainagar colony, Kushaiguda, Hyderabad.
Whereas the above named Petitioner/Plaintiffs had filed the above petition against you the above named addressees u/sec 5 of Limitation Act, to condone the delay in bringing Legal heirs on record and the same is posted for your appearance as such you are required to appear before the Hon'ble Court in person or through counsel on **23-07-2024** at **10.30** a.m. else the matter will be decided in your absence on merits.
// BY THE ORDER OF COURT//
Sd/- **SEMSANI SUNIL, T. CHANDRASHEKAR**
Advocates, H.No.6-1-34, 2nd Floor, Chinthala Complex, Lashkar Bazar, Hanamkonda.

డ్వాక్రా భవనానికి కుర్చీలు, ఫ్యాన్లు, కుట్టు మిషన్ విరాళం

డ్వాక్రా భవనానికి కుర్చీలు, ఫ్యాన్స్, కుట్టు మిషన్ విరాళంగా అందజేస్తున్న దాతలు

శామీర్‌పేట, జూన్ 29 : మహిళలు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక, సామాజిక, రాజకీయ తదితర రంగాల్లో రాణించాలని ఎంపీపీ ఎల్లూభాయిబాబు అన్నారు. శామీర్‌పేటలోని డ్వాక్రా భవనంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డ్వాక్రా భవనం కోసం ఎంపీపీ ఎల్లూభాయిబాబు18 కుర్చీలు, ఎంపీటీసీ సాయిబాబా, మండల కో ఆప్షన్ సభ్యుడు ముజీబుద్ధిన్ 4 ఫ్యాన్లు, 2 లైట్స్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

సర్కారు దవాఖానలో సౌకర్యాలు కల్పించాలి

మల్కాజిగిరి, జూన్ 29: మల్కాజిగిరి ప్రభుత్వ దవాఖానలో మెరుగైన ఆరోగ్య సేవలను ప్రభుత్వం అందుబాటులో పెట్టాలని మల్కాజిగిరి మండల ఐద్వా అధ్యక్షురాలు నాగమని అన్నారు. శనివారం మల్కాజిగిరిలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స కోసం వచ్చిన రోగులను వైద్య సేవల గురించి ఐద్వా నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ దవాఖానకు చికిత్సల కోసం వచ్చిన రోగులకు ఇక్కడ మందులు ఇవ్వడంలేదని, బయట మెడికల్ షాపులో తీసుకోవాలని పంపిస్తున్నారని అన్నారు. అన్ని మందులు ఇక్కడ అందుబాటులో పెట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మంగ, రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మల్కాజిగిరి, జూన్ 29: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లాకు చెందిన సతీష్‌రెడ్డి (25) నగరానికి వచ్చి వెంకటాపురంలో ఉంటున్నాడు. బోయిన్‌పల్లిలోని సిమెంట్ షాపులో పనిచేస్తుంటాడు. శనివారం బోయిన్‌పల్లి నుంచి ఇంటికి వచ్చాడు. సాయంత్రం ఇంటి నుంచి బైక్‌పై కానాజీగూడ డెయిరీ ఫార్మ్ రోడ్డులో వెళ్తున్నాడు. ఎదురుగా వచ్చిన కారు సతీష్‌రెడ్డి నడిపిస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో సతీష్ రెడ్డి కిందపడ్డాడు. అదే సమయంలో వెనక నుంచి వచ్చిన బస్సు సతీష్‌రెడ్డిపై నుంచి వెళ్లడంతో ప్రమాదస్థలంలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖాన మార్చురికి తరలించారు.

ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్

పీర్జాదిగూడ, జూన్5: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి ఉప్పల్ డిపో సమీపంలోని మైదానంలో గత కొన్ని రోజుల క్రితం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. వినూత్న రీతిలో ఎంతో వైభవంగా ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్స్ వివిధ రకాలైన షాపులతో ఈ ఎగ్జిబిషన్ సందడిగా మారింది. వినియోగదారులకు సరమైన ధరలకే రకరకాల వస్తువులను ఆకట్టుకునే విధంగా నెలకొల్పామని నిర్వాహకులు నారాయణ తెలిపారు. తాజ్‌మహల్, ఎర్రకోటలాగా ఏర్పాటు చేసినవి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.చిన్నారుల నుండి పెద్దల వరకు వివిధ రకాలైన ఆట వస్తువులను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇందులో జేయింట్ వీల్,బ్రేక్‌డ్యాన్స్, సోలాంబో, డ్రాగన్ ట్రైన్, బోట్ రైడ్, బౌన్సర్, కొలంబస్, మెరిగో రౌండ్ లాంటివితో పాటు అండర్ వాటర్ ఫిష్ ఎక్వీరియం ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మహిళలకు జువెలరీ స్టాల్స్, రెడీమెడ్ స్టాల్స్, డ్రెస్స్ మెటీరియల్, డ్రైఫ్రూట్ స్టాల్స్, ఆల్ వెరైటీ ఫుడ్స్ తదితర వస్తువులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌కు పరిసర ప్రాంతాల వారు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ కొసాగుతుందన్నారు. ఈఎగ్జిబిషన్ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT JANGAON
I.A. No. 582 of 2023
IN
O.S. No. 42 of 2022 (NEW)
O.S. No. 123 of 2010(OLD)
Between:
Kalkonda Narsimha Chary and another. ...Petitioners/Plaintiffs
AND
Kalakota Srinivasachary (Died) and others ...Respondents/Defendants
To,
R8. Kalakota Vakula Devi, W/o.Srinivasa charyulu, age: 62 years, Occu:House wife, R/o. Wardhannapet (V&M), Warangal district.
R10. Kalakota Sheshu, S/o.Srinivas, age: 37 years. H.No.160/B,Sainagar colony, Kushaiguda, Hyderabad.
Whereas the above named Petitioner/Plaintiffs had filed the above petition against you the above named addressees u/ order 9 rule 4, to set-aside abatement and the same is posted for your appearance as such you are required to appear before the Hon'ble Court in person or through counsel on **23-07-2024** at **10.30** a.m. else the matter will be decided in your absence on merits
// BY THE ORDER OF COURT//
Sd/- **SEMSANI SUNIL, T. CHANDRASHEKAR**
Advocates, H.No.6-1-34, 2nd Floor, Chinthala Complex, Lashkar Bazar, Hanamkonda.

నీట్ పరీక్షను రద్దు చేయాలి

బోడుప్పల్, జూన్29: నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, జరిగిన అవకతవకలపై కేంద్రప్రభుత్వం క్షమాపణ చెప్పి తిరిగి పరీక్షలు నిర్వహించాలని అఖిత భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా నాయకులు సత్యప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం బోడుప్పల్‌లో జరిగిన మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ....దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన 24లక్షల మంది జీవితాలతో కేంద్రప్రభుత్వం ఆడుకుంటుందని, దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్న నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్న నీట్ పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.గవర్నర్ అపాయింట్‌మెంట్ ఇవ్వనికారణంగా జూలై 1 రాజ్‌భవన్‌ను ముట్టడిస్తామని తెలిపారు.కార్యక్రమంలో మునిదీప్, నాగరాజు ప్రీతమ్, రాజేశ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

కీసర, జూన్ 29: మహిళా సంఘాలకు ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం కీసర స్నేహ మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు, పరపతి సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో పనిచేయాలి తప్పా విబేధాలు ఉంటే సంఘం ముందుకెళ్లదని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, ఎంపీటీసీ నారాయణశర్మ, ఎస్. వెంకట్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి ఎం.డి. పర్జాన, డైరెక్టర్‌లు వి. పద్మ, పి. జగదాంబ, బి. వీరమణి, కె. పద్మ, స్నేహ సంఘాల పొదుపు మహిళలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 29: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ రాజేందర్‌కుమార్ అన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు న్యూ హనుమాన్ నగర్ కాలనీలో పారిశుధ్య పనులను శనివారం కమిషనర్ పరిశీలించి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డులో పరిసరాలను శుభ్రం చేస్తున్న కమిషనర్ రాజేందర్‌కుమార్, కాలనీవాసులు

చర్లపల్లి కేంద్ర కారాగారంలో జైల్ అదాలత్

కాప్రా, జూన్ 29: చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం జైల్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి కోర్టు 6వ ఏఎంఎం సంబంధించిన మెజిస్ట్రేట్ బి.ఉషాక్రాంతి, 4వ ఏఎంఎం ఎల్‌బీనగర్ గోపిక నాగశ్రావ్య లు కారాగారంలోని 38 మంది ఖైదీలకు సంబంధించిన 33కేసులను పరిష్కరించినట్లు చర్లపల్లి కారాగారం వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, ఇతర సిబ్బందియే కాకుండా జైలు పర్యవేక్షణాధికారి సంతోష్‌కుమార్ రాయ్, జైలు డిప్యూటీ సూపరింటెండెంట్లు శశికాంత్, కాళిదాస్, రత్నం, జైలర్లు పరశురాం, సత్తయ్య, సాయిసురేష్ బాబు, గార్డింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు

ఘట్‌కేసర్,జూన్29: గ్రామాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సౌకర్యాలను కల్పించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామాల్లో తాగునీరు,రోడ్లు,విద్యుత్ సరఫరా,డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా పనిచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గ్రామాల్లో కొత్తగా ఏర్పాటు చేసే హైమాస్ట్ లైట్ల ఏర్పాటుపై అధికారులతో ఆయన చర్చించారు.ఎంపీ నిధులు రూ.10 లక్షల,50వేలతో 7 ప్రాంతాలలో నిర్మించే హైమాస్ట్ లైట్ల ఏర్పా టు పనులు కొనసాగించాలని ఎంపీపీ అధికారులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

హెచ్చరిక ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ముంతఖాబ్ నెం. 74 ప్రకారం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, చెంగిచర్ల గ్రామం వద్ద గల సర్వే నెంబర్లు 132, 133, 140, 141 & 142లోని ఎకరాలు 76-31 గుంటలు విస్తీర్ణం కలిగిన వ్యవసాయ భూములలో, శ్రీమతి అజీజ బేగం మరియు శ్రీమతి ఫాతిమా ఖాన్ ఒక్కొక్కరి వాటా 2.78%తోపాటు, మేము, **1.** మీర్జా హసన్ మునావర్ & కుటుంబం వాటా 50%, **2.** మీర్జా కాజీమ్ అలీ బేగ్ & కుటుంబం వాటా 16.66%, **3.** మీర్జా ముతాహెర్ అలీ బేగ్ & కుటుంబం వాటా 16.66% కలిగి ఉన్నాము మరియు **4.** (శ్రీమతి అనీస్ బేగం, మీర్జా ఫిరోజ్ అలీ బేగ్, మీర్జా నజఫ్ అలీ బేగ్, శ్రీమతి మహమా అలీ బేగ్ ఒక్కొక్కరు 2.78% వాటా కలిగి ఉన్నారు). సదరు భూములు రంగా వెంకటేశ్వర్, రంగా రాజారాం, రంగా శ్రీనివాస్ గౌడ్ & ఇతరులు మరియు వారి పూర్వీకుల వాస్తవ స్వాధీనంలో మరియు సాగులో ఉన్నాయి మరియు 1953 నుండి ఇప్పటి వరకు పట్టాదారులుగా నమోదు కాబడి ఉన్నారు. మేము సదరు భూములపై టైటిల్ క్లెయిమ్ చేసి ఉన్నాము మరియు ఆ వివాదం కోర్టుల్లో పెండింగులో ఉన్న సమయంలో, లేట్ మీర్జా ముక్కారం అలీ బేగ్ నాకు 26-02-2006 నాడు ఎకరాలు 31-20 గుంటల విస్తీర్ణానికి రంగా వెంకటేశ్వర్, రంగా రాజారాం మరియు వారి కుటుంబ సభ్యులతో రాజీ కుదుర్చుకున్నారు. అట్టి రాజీని ఉమ్మడిగా అంగీకరించిన తర్వాత, పైన తెలిపిన వాటాదారులమైన మేమందరం రంగా శ్రీనివాస్ గౌడ్‌కు ఎకరాలు 45-11 గుంటలు విస్తీర్ణం గల మిగతా భూములపై కలిగివున్న అన్ని రకాల హక్కులను విక్రయించాము మరియు మొత్తం ప్రతిఫలం స్వీకరించిన తర్వాత, మేము అన్ని హక్కులు వదులుకుంటూ మరియు మూడవ పార్టీలతో వివాదాల పరిష్కారానికి అతనికి అధికారం కల్పిస్తూ అనేక పత్రాలు అమలు చేశాము.

ఆ విషయం అలా ఉండగా, Ms. డి.గీతా చౌదరి (అడ్వకేట్) గారు మరో ఇద్దరితో కలిసి 30-05-2024న ఆస్తిని సందర్శించినట్లు మరియు తనకుతాను సుప్రీం కోర్టు అడ్వకేట్‌నని చెప్పుకుంటూ రంగా శ్రీనివాస్ గౌడ్ యొక్క భూములలో జోక్యం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు మాకు తెలియవచ్చినది మరియు ఆమె శ్రీమతి అజీజ బేగం & ఇతరుల తరపున ఎకరాలు 76-31 గుంటల నిమిత్తం ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా ఆమెను శ్రీమతి అజీజ బేగం గారు సదరు భూములను సందర్శించాలని కోరినట్లు కూడా తెలిసింది.

అలాగే శ్రీమతి ఫాతిమా ఖాన్ భర్త మరియు శ్రీమతి అజీజా బేగం అల్లుడు శ్రీ తాహా అహ్మద్ ఖాన్ డాక్యుమెంట్లు అన్నింటిని ధ్రువీకరించారు మరియు వాస్తవాలన్నీ తెలిసి డబ్బికర్ భగ్గీరథ్‌జీ, బషుపంగ భాస్కర్, మేకల మల్లేషం మరియు ఇతరులతో కుమ్మక్కై తమకుతాము AGPA హోల్డర్లు అని తప్పుగా చెప్పుకుంటూ ఆక్రమ ఆర్థిక లబ్ధి పొందుటకు ఎటువంటి హక్కులు లేకుండా సదరు భూమిపై మూడవ పార్టీ చార్జీలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా మాకు తెలియవచ్చినది.

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మేము ఇప్పటికే వాటాలు విక్రయించినందున, అట్టి భూములపై మాకు ఏ విధమైన ప్రయోజనం లేదు మరియు మేము మా తరపున ఏ విధమైన కేసుల ప్రాతినిధ్యానికి డి.గీతా చౌదరిని నియమించలేదు మరియు ఇందుకు సంబంధించి, మేము ఆమెకు నోటీసులు జారీ